## పోలింగ్ కేంద్రాల సందర్శన



గాగిల్లాపూర్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీ అధికారులు

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 25: నవంబర్ 30న జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో మద్దూరు మండలంలోని నర్సాయపల్లి, గాగిల్లాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీ అధికారి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, ర్యాంప్ వంటి సౌకర్యాలను పరిశీలించినట్లు తెలిపారు. ఆయా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సై షేక్ యూనుస్‌అహ్మద్, సెక్టోరియల్ ఆఫీసర్ ఖాజా మొహినుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ ముదస్సీర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సతీశ్‌రెడ్డి కుటుంబానికి పరామర్శ







కొడవటూరులో సర్పంచ్ సతీశ్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ముత్తిరెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**నివాళులర్పించిన పల్లా, పోచంపల్లి, ముత్తిరెడ్డి**

బచ్చన్నపేట, అక్టోబర్ 25: జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరై రాంరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి వచ్చి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వరంగల్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి హాజరై సతీశ్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాంరెడ్డి ఆకాల మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మహేశ్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, సురేశ్‌రెడ్డిని ఓదార్చి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, వైస్ ఎంపీపీ అనిల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, దూడల కనుకయ్య, సిద్దిరాంరెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, ఖలీల్, వెంకట్‌గౌడ్, నర్సిరెడ్డి, వేణుగోపాల్, కరుణాకర్, గుర్రపు బాలరాజు, ఆంజనేయులు, షబ్బీర్, ఉపేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నరేందర్, జావీద్, శ్రీనివాస్, శ్రీనివాస్, కృష్ణంరాజు, హరికృష్ణ, అజీం, యాదగిరి, గోవర్ధన్‌రెడ్డి, నాగరాజు, ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**బీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు ఇంద్రనీల్‌బాబు**



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు ఇంద్రనీల్‌బాబు

సైదాపూర్, అక్టోబర్ 25: ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, బీఆర్‌ఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని బీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు వొడితల ఇంద్రనీల్‌బాబు పిలుపునిచ్చారు. మండలంలోని ఆరెపల్లి, జాగీర్‌పల్లి గ్రామాల్లో బూత్ కమిటీ సమావేశాలకు ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలందరికీ న్యాయం చేసిందన్నారు. ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించడంతో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాల వారీగా కార్యకర్తలు ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రతిపక్షాల విమర్శలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. గత రెండుసార్లు ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్ నిరంతరం అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. వచ్చే ఎన్నికల్లో సతీశ్‌కుమార్‌కు మద్దతుఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, సర్పంచులు అబ్బిడి పద్మారవీందర్‌రెడ్డి, తొంట కాంతమ్మ, ఆవునూరి పాపయ్య, నాయకులు తొంట రజనీకాంత్, ఏశిక ఐలయ్య, పోలుదాసరి ప్రవీణ్, బొల్లవేని శంకర్, పోతిరెడ్డి హరీశ్‌రావు, బత్తుల లక్ష్మీరాజం, మాదం స్వామియాదవ్, తాళ్లపల్లి నరేశ్, దూల సురేశ్, వర్నె మోహన్‌రావు, వెంగల రవి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 25: మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్లారపు రాజు తండ్రి స్వామి గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. తక్షణసాయం కింద రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జీడికంటి సుదర్శన్, ఉప సర్పంచ్ కుమారస్వామి, కొమురవెల్లి ఆలయ మాజీ డైరెక్టర్ కాసర్ల కనకరాజు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు నంద శ్రీనివాస్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న మేక సంతోష్‌కుమార్

# 'పల్లా' విజయం ఖాయం



ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి పసుపు, కుంకుమ అందజేస్తున్న ఏకానందం

చేర్యాల, అక్టోబర్ 25: మండలంలోని ఆకునూరు భవానీరుద్రేశ్వర మాత ఆశీస్సులతో జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉల్లెంగల ఏకానందం ధీమా వ్యక్తం చేశారు. భవానీరుద్రేశ్వర స్వామి ఆలయంలో ఉల్లెంగల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అమ్మవారి శరన్నవరాత్రోత్సవాలకు సంబంధించిన పసుపు, కుంకుమ, ప్రసాదాలను జనగామ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం ఎమ్మెల్సీ పల్లాకు అందజేశారు. అనంతరం చేర్యాలలో విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని, పల్లా ఘన విజయం సాధించాలని హోమం సైతం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేర్యాల ఏఎంసీ డైరెక్టర్ తాటికొండ సదానందం, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పాల బాలరాజు, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ పుప్పాల మహేందర్, మాజీ ఎంపీటీసీ తాటికొండ వేణుగోపాల్, బీఆర్‌ఎస్వై గ్రామ అధ్యక్షుడు శనిగరం రమేశ్, వార్డు సభ్యుడు రణం ప్రశాంత్, నాయకులు కల్వాల రాజిరెడ్డి, గోనెపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

# జనగామ బీజేపీలో ముసలం

- పార్టీ అభ్యర్థిత్వం దక్కని బీరప్ప వర్గీయుల అసమ్మతి సమావేశం
- అభ్యర్థిని మార్చాలని పార్టీ రాష్ట్ర ముఖ్యనేతలను కలిసి వినతిపత్రం



హైదరాబాద్‌లో బీజేపీ అధిష్టానాన్ని కలిసేందుకు బయలుదేరిన జనగామ బీజేపీ అసమ్మతి నాయకులు

జనగామ, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ) : జనగామ నియోజకవర్గ బీజేపీలో ముసలం పుట్టింది...తొలి జాబితాలో టికెట్ దక్కని బీసీ వర్గానికి చెందిన బేజాడి బీరప్ప వర్గీయుల్లో అసంతృప్తి భగ్గుమన్నది. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి, సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయన ఇక్కడి నుంచి పార్టీ టికెట్ ఆశించారు. అవకాశం దక్కకపోవడంతో అసంతృప్తితో రగిలిపోతున్న బచ్చన్నపేట మండలానికి చెందిన ఆయన వర్గీయులు, బీసీ కుల సంఘాల ముఖ్యనేతలు రహస్యంగా సమావేశమై అభ్యర్థిని మార్చాలని బుధవారం హైదరాబాద్ వెళ్లి పార్టీ రాష్ట్ర ముఖ్యులను కలిసి వినతిపత్రం అందజేశారు. పార్టీ విడుదల చేసిన మొదటి జాబితాలో జనగామ బీజేపీ అభ్యర్థిగా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి పేరును ప్రకటించింది. టికెట్ తనకే దక్కుతుందని ఆశలు పెంచుకున్న బేజాడి బీరప్ప వర్గీయులు నైరాశ్యానికి గురై రెండురోజులుగా బచ్చన్నపేట మండలం తమ్మడపల్లిలో తన వర్గీయులతో అత్యవసర సమావేశం నిర్వహించుకున్నారు. బేజాడి బీరప్ప అభ్యర్థిత్వంపై పార్టీ అధిష్టానం పునరాలోచన చేయాలని, మెజార్టీ నాయకులు, కార్యకర్తల అభీష్టం, సర్వే నివేదికల ఆధారంగా అభ్యర్థిగా ప్రకటించాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. పార్టీ అభివృద్ధి కోసం క్షేత్రస్థాయిలో బేజాడి బీరప్ప సేవలు చేస్తే కేవలం లాబీయింగ్ టికెట్ తెచ్చుకున్న దశమంత్‌రెడ్డికి కనీసం గ్రామాల పేర్లు, కార్యకర్తలు బాగోగులు కూడా తెల్వవని అధిష్టానానికి అందజేసిన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాశ్ జవడేకర్, బీజేపీ జనరల్ సెక్రటరీ సునీల్ బన్సల్, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, జాతీయ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ పేర్లతో కూడిన ఒక లేఖను జనగామ బీజేపీ అసమ్మతి నాయకులు బుధవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అందజేశారు.

## బాబు జగ్జీవన్ రామ్ గ్రామ కమిటీ ఎన్నిక



బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం నూతన కార్యవర్గం

చేర్యాల, అక్టోబర్ 25: పట్టణంలోని 2వ వార్డు ఎస్సీ కాలనీలో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూమిగారి శ్రీరామ్(చిన్న), ప్రధాన కార్యదర్శిగా ముస్త్యాల మధూకర్, ఉపాధ్యక్షుడిగా పోతుగంటి కరుణాకర్, కోశాధికారిగా బస్వగల్ల నవీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

## బీజేపీలో కురుమలకు అవమానం

*హైదరాబాద్ గన్‌పార్కు వద్ద నిరసన*

జనగామ, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ) : బీజేపీలో కురుమలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తూ తమ కులానికి చెందిన నాయకులకు టికెట్లు కేటాయించాలని బుధవారం కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరిగె నర్సింహకురుమ మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పిన బీజేపీ తమకు ఒక్క టికెట్ ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు. కురుమలకు టికెట్లు ఇవ్వకుంటే బీజేపీ సభల్లో నల్ల జెండాలతో నిరసన తెలుపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కేవైసీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ కురుమ, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల రమేశ్‌కురుమ, జిల్లా అధ్యక్షులు బండారు శ్రీశైలం కురుమ, గౌడ రాజ్ కుమార్, కేవైసీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బీర్ల శ్రీనివాస్ కురుమ, ఉబ్బటి సత్యం కురుమ, జోగు సోమయ్య, కట్ల సాయి కుమార్, చిందం రాజ్, జిల్లా కార్యదర్శి ఉబ్బటి సత్యం, మిర్యాల సాయి కుమార్, గొదిచర్ల శ్రీశైలం, భోజన సాయిరామ్, బక్క కన్ని తదితరులు ఉన్నారు.



గన్‌పార్క్ వద్ద నిరసన తెలుపుతున్న కురుమ సంఘాల నాయకులు